# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 22 ఏప్రిల్ 2024 పేజీలు 8




## యోధ డయాగ్నస్టిక్స్ సెంటర్ ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ



మాదాపూర్, మేజర్ న్యూస్ : వినియోగదారులకు మెరుగైన, ఖచ్చితమైన వైద్య పరీక్షల విలువలను అందించాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. మాదాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యోధ డయాగ్నస్టిక్స్ సెంటర్ ఆదివారం సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి తో కలిసి మంత్రి దామోదర రాజనరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డయాగ్నస్టిక్స్ సెంటర్ ద్వారా ఖచ్చితమైన వైద్య పరీక్షల విలువలను అందుబాటు ధరలో అందరికీ అందించేందుకు కృషి చేయాలని అన్నారు. సరికొత్త టెక్నాలజీలను అందుబాటులోకి తీసుకువస్తూ క్లిష్టమైన వైద్య పరీక్షలను నగరంలోనే అందించడం అభినందనీయం అన్నారు.



## దేశాన్ని అప్పులపాలు చేసిన మోడీ సర్కార్



### -మధు యాష్కి గౌడ్

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అమ్మేస్తూ దేశాన్ని మోడీ ప్రభుత్వం అప్పులపాలు చేసిందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా చంపా పేట డివిజన్ సాయిరాం నగర్ కాలనీ పార్కులో వాకర్స్ తో సమావేశాన్ని ఆదివారం ఉదయం నిర్వహించారు. మధుయాష్కి గౌడ్ తో పాటు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. పదేళ్ల పాలన చేసిన కేసీఆర్ కూడా మళ్లీ తనదే అధికారం అని గర్వపడి భంగపాటుకు గురయ్యాడని, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలల్లో మోడీ కి కూడా భంగపాటు తప్పదు అన్నారు. కేంద్రంలో రానున్నది ఇండియా కూటమి ప్రభుత్వమేనని అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలు దేశంలో అత్యంత కీలకమైనవని, ప్రజాస్వామ్యం రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే తెలంగాణలోనూ 15 ఎంపీ స్థానాల్లో విజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్గిరి పార్లమెంటు స్థానాన్ని మళ్లీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటున్నారు. ఇందుకు ప్రజలందరి మద్దతు తమకు అవసరమని పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే.. అభివృావృద్ధి వేగం అవుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృా ఎద్ధిలో తమ పాత్ర ఉందని, ఇక్కడి ప్రజలతో సత్సంబాలు ఉన్నాయని.. పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ఎల్బీనగర్ నియోజకవర్గం లోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు.కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి , పార్టీ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్ , స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి , నాయకులు నల్ల రఘుమా రెడ్డి, రవీందర్ గౌడ్, గ్యారగోని ప్రవీణ్ గౌడ్, అనసూయ, నారని రవీందర్, విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే తలసాని నివాసంలో

## పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఈ నెల 22 వ తేదీన ఉదయం 9.00 గంటలకు వెస్ట్ మారేడ్ పల్లిలోని నివాసం వద్ద మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన సనత్ నగర్ నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని పార్టీకి చెందిన కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అద్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొంటారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రచార సరళిపై చర్చిస్తారు. అదేవిధంగా సికింద్రాబాద్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచార రధాలను తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభిస్తారు.




# ముద్దగౌని సమక్షంలో కాంగ్రెస్‌లోకి వలసలు

**- కాంగ్రెస్‌లో చేరిన యువత, మహిళలు - యువతకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన రామ్మోహన్‌గౌడ్**

**- మహిళలకు కండువా కప్పి ఆహ్వానించిన మాజీ కార్పోరేటర్ లక్ష్మీప్రసన్న**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ సమక్షంలో నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఎన్‌రెడ్డినగర్ లోని ముద్దగౌని నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువతకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిన రామ్మోహన్‌గౌడ్ పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలకు మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిలు హాజరు కాగా వీరి సమక్షంలో పలు డివిజన్లకు చెందిన యువకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పుకున్నారు. సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఈ సందర్భంగా ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ పేర్కొన్నారు. ఎస్‌సి సెల్ నాయకులు జోగు రాములు, మహిళా నాయకురాలు కోటగిరి ఉషారాణి, యూత్ నాయకులు మనీష్‌గౌడ్, రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూపల్లి అంజయ్య, బచన్ బాయ్, రషీద్, మౌలానా బాష, జువ్వగాని రాజుగౌడ్, పాశం శ్రీకాంత్, చిరుమర్తి శేఖర్, కార్తీక్, జితేందర్, పాటి రాంబాబుగౌడ్, వరలక్ష్మి, సరస్వతి, పద్మ, అమృత, మాధవి, రేణుక, గణపతినాయక్, గోవర్ధన్‌నాయక్, శ్రీధర్, శేఖర్, సునీత, వాణి, అనంతుల ప్రహ్లాద్, రాజు, హరి, అభి, ఆటో వెంకట్, టింకు, ప్రశాంత్, సతీష్, దినేష్, అంజమ్మ, కోటి, నరేష్, నాగరాజు, సత్యనారాయణ, కృష్ణ, మణి, చంద్రశేఖర్, యాదగిరి, నరసింహ, ఆనంద్, ప్రసాద్, తిరుపతి, జానకి తదితరుల ఆధ్వర్యంలో సుమారు 15 వందల మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, మల్లారపు షాలిని, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, ధన్‌రాజ్‌గౌడ్, వెంకటక్రిష్ణ, సుధీర్, అలెక్స్, సునీల్, రమేష్, చరణ్, సరస్వతి, రాహుల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తాం



సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ జిల్లాకు చెందిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం జిల్లా కార్యవర్గం అహర్నిశలు పాటుపడుతుందని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా నూతన అధ్యక్షులు వర్కల సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి మహేందర్‌లు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తమ మీద పూర్తి నమ్మకం,విశ్వాసం ఉండడంవల్లనే ఐదోసారి ఏకగ్రీవంగా ఏన్నుకున్నందుకు జిల్లాకు చెందిన నాల్గవ తరగతి ఉద్యోగులందరికి ఎంతో రుణపడి ఉన్నామని,జిల్లాకు చెందిన ఉద్యోగులు తమమీద ఉంచిన విశ్వాసం,నమ్మకంను తాము ఏమాత్రం వమ్ము చేయకుండా,ఉద్యోగుల సమస్యలే తమ సమస్యలుగా భావించి,వారి సమస్యల పరిష్కారంకోసం అహర్నిశలు పాటుపడతామన్నారు. హైదరాబాద్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా తెలుసుకుని,వారి సమస్యలను పరిష్కరించేందుకు తమవంతు పాటుపడతామన్నారు. గత చాలా ఏళ్లుగా ప్రభుత్వ శాఖల్లో నాల్గవ తరగతి ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుండడంవల్ల,అదే శాఖల్లో విధులు నిర్వహిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులమీద అధిక భారం పడుతుందని,కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీగానున్న నాల్గవ తరగతి ఉద్యోగాలను దశల వారిగా భర్తీ చేసేందుకు వెంటనే తగిన చొరవ తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులపై,జిల్లా అధికారులు ఆనైతిక,కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు తమ సంఘం దృష్టికి వస్తున్నాయని,వాటి పరిష్కారంకోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి,ఉద్యోగులమీద వేధింపు చర్యల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకుంటామన్నారు. తమను జిల్లా అధ్యక్షులు,జిల్లా కార్యదర్శి పదవిని కట్టబెట్టడంలో ఎంతో సహకారం అందించిన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లతోపాటు రాష్ట్ర కార్యవర్గం నాయకులందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.



## బీజేవైఎం జిల్లా ఉపాధ్యాక్షునిగా బస్వా రఘు గౌడ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 21):రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యాక్షునిగా మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామానికి చెందిన బస్వా రఘు గౌడ్ యువమోర్చా జిల్లా అధ్యక్షులు టి యాధిష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఆదివారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రఘు గౌడ్ మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయం కోసం తమవంతు కృషి చేస్తానని తెలిపారు.తన పై నమ్మకంతో బాధ్యత అప్పగించిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యాధిష్,బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, అనంతయ్యగౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

తిరుమలలో మొక్కు తీర్చుకున్న మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం దంపతులుఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షురాలు.ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి.విజయం సాధించిన సందర్భంగా తిరుమల తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం సన్నిధిలో అనుకున్న మొక్కుబడినీ తీర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం దంపతులు మాట్లాడుతూ త్వరలో జరగాబోయే ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరవున. మహబూబ్ నగర్ నుండి పోటీచేస్తున్న చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి పోటి చేస్తున్న డా .మల్లు రవి లు భారీ మెజారిటీతో గెలుపొందేలా చూడాలని వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్టు వారు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో సమాచార హక్కు చట్టం బలోపేతం చేయాలి

**- మాజీ సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు**



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21): గ్రామీణ ప్రాంతాల్లో సమాచార హక్కు చట్టం బలోపేతం చేయాలని మాజీ సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు ప్రజలకు పిలువునిచ్చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మున్నూరు కావు భవనంలో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడానికి సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు ఉపయోగపడుతుందని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు జరగపోవడం వల్ల ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టంపై నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం పై మరింత అవగాహన కొరకు వికాస సమితి సభ్యులను సంప్రదించాలని ప్రజలను కోరారు. యువతి యువకులు అందరూ అవినీతిని ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కుర్షిద్, విద్యాసాగర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్ రాథోడ్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రైవేట్ అధ్యాపకుల సంఘం ఆవిర్భావం







హైదరాబాద్, మేజర్‌న్యూస్: స్థానిక పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన తెలంగాణ పటాన్‌చెరు నియోజకవర్గ ప్రైవేట్ అధ్యాపకుల కమిటీ బీరంగూడలో ఉన్న ఆదిత్య గ్లోబల్ స్కూల్స్ నందు ఆవిర్భవించింది. ఈ కమిటీ అధ్యక్షులుగా విద్యావేత్త కె. శ్రీనివాసులును ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె. చారి, ప్రధాన కార్యదర్శిగా బి. పూజ, సామాజిక మాధ్యమాల కన్వీనర్‌గా ఎన్. శిరీష, ఉపాధ్యక్షులుగా వినోద్, కార్యదర్శిగా ఎం. శైలజ, పంయుక్త కార్యదర్శిగా వి. ప్రీతిలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఈసందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షులు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ఈ కార్యవర్గం ఏర్పాటైందని ఉపాధ్యాయుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారికి కావలసిన కనీస సౌకర్యాల పరికల్పనలో అందరి సహకారంతో ముందుకు వెళ్తామని అన్నారు. ఈకార్యక్రమం అమీన్‌పూర్ మండలంలోని వందనపురి కాలనీలోని ఆదిత్య గ్లోబల్ స్కూల్‌లో ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. పాల్గొన్న అధ్యాపకుల కరతాళ ధ్వనుల మధ్య కమిటీ కార్యవర్గాన్ని అధ్యక్షులు శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిపియుఎస్ అధ్యక్షులు అజయ్‌కార్తీక్, ఉపాధ్యక్షులు కోహ్లి మహదేవలు హాజరయ్యారు.

## బైక్ ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించిన భజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃహనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కాచిగూడలోని తెలంగాణ బజరంగ్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శ్రీహనుమాన్ జయంతి ప్రత్యేక పోస్టర్‌ను బజరంగ్ సేనా సలహాదారులు వినయ్ తివారి,రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు,సేనా కార్యవర్గం ప్రతినిధులతోకల్సి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ ఈనెల 23వ తేదిన ఉదయం 10.00 గంటలకు ప్రారంభం అయ్యే శ్రీహనుమాన్ శోభయాత్ర గౌలిగూడలోని శ్రీరామ మందిరంనుంచి భారీ ఊరేగింపుతో బయలుదేరి,నగరంగుండా తాడ్‌బన్‌లోని శ్రీహనుమాన్ దేవాలయానికి చేరుకుంటుందని, ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సేనా నేతలు వినయ్ తివారి,సునీల్ అగర్వాల్,మనోజ్, అభియాన్, రవి, రామేశ్వర్,వీరేందర్ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ వ్యాయామశాలనుంచి బయలుదేరే ర్యాలీకి ముందు మహా హారతి కార్యక్రమంకూడ ఉంటుందన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన స్థానిక ప్రజలు



దుందిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆదివారం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. అదే విదంగా వివిధ శుభకార్యాలు, హనుమాన్ జయంతి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు



దుందిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని సాయి నాథ్ సొసైటీలో ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ భారత్ కుమార్, సీనియర్ నాయకులు శివనూరు మల్లేష్, సగ్గిడి శ్రీనివాస్, మునిసిపల్ యూత్ అద్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టి.డి.పి. అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకల కేక్‌ను కట్‌చేసిన సి.ఆర్.స్వరూపారాణి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃటి.డి.పి. జాతీయ అధినేత,మాజీ సి.ఎం. నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగం కాలనీలో టి.డి.పి. గ్రేటర్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి ఆధ్వర్యంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఆర్. స్వరూపారాణి ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి,అందరికి తినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే నెల 13వ తేదిన జరిగే అసెంబ్లీ,లోక్‌సభ ఏన్నికల్లో టి.డి.పి.భారీ మెజారిటీని సాధించడం తథ్యమని,రాబోయే సి.ఎం.కూడ నారా చంద్రబాబు నాయుడుఅని ఆమె జోస్యం పలికారు.

# వెంకటేశ్వర శతకం ఆవిష్కరణ



ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్‌తెలంగాణ కవుల సంఘం సుతారవు వెంకట నారాయణ - కళా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ అనుముల ప్రభాకరా చార్య ఆధ్వర్యం లో శతకం పుస్తకావిష్కరణ రవీంద్రభారతి లో జరిగింది.డాక్టర్ జనువాడ రామస్వామి రచించిన -విజయ లక్ష్మి వెంకటేశ శతకం సీస పద్యాల శతకం ఆవిష్కరణ జరిగింది.పద్మశ్రీ కొలకులూరి ఇనాక్ సుధామ విహారి గిరిజా మనోహర్ సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కవిసమ్మేళనం స్ఫూర్తి వంతం గా సాగింది.

# స్థోమత, సౌకర్యాన్ని కోరుకునే ఎన్ఆర్ఐలకు టర్మ్ ఇన్సూరెన్స్

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; భారతదేశంలోని ప్రముఖ ఆన్లైన్ బీమా మార్కెట్ప్లేస్ అయిన పాలసీబజార్, దాని ప్లాట్ఫారమ్ ద్వారా భారతదేశం నుండి టర్మ్ ఇన్సూరెన్సుని ఎంచుకునే నాన్-రెసిడెంట్ ఇండియన్స్ (ఎన్ఆర్ఐ లు) పరంగా గణనీయమైన పెరుగుదలను చూస్తోంది. భారతీయ బీమా మార్కెట్ అందించే అసమానమైన సౌలభ్యం, స్థోమత మరియు లభ్యత కారణంగా ఈ పెరుగుదల కనిపిస్తుంది. భారతదేశంలో టర్మ్ ఇన్సూరెన్సు పెరుగుతున్న ఆసక్తికి అనేక అంశాలు దోహదం చేస్తున్నప్పటికీ, స్థోమత, సౌలభ్యం ప్రాథమిక కారణాలుగా నిలుస్తాయి. యుఎస్ , యుకె , కెనడా, యూఏఈ, సింగపూర్ వంటి దేశాలలో నివసిస్తున్న ఎన్ఆర్ఐ లకు భారతదేశం ప్రాధాన్యత ఎంపికగా ఉద్భవించడంతో, 18-60 ఏళ్ల మధ్య వయస్కుల మధ్య డిమాండ్ ఆకట్టుకునే రీతిలో ఇయర్ ఆన్ ఇయర్ 130% వృాఎద్ధిని సాధించింది. యూఏఈ , సింగపూర్లో నివసిస్తున్న ఎన్ఆర్ఐలకు భారతదేశం నుండి టర్మ్ పాలసీల ధర 30-50% వరకు తక్కువ. అదనంగా, రూ. 5 కోట్ల వరకు కవరేజీ ఉన్న పాలసీలను భారతదేశం నుండి టెలి-మెడికల్ చెక్-అప్లతో సులభంగా పొందవచ్చు. నియంత్రిత పాలసీ నిబంధనలు, కవరేజీని కలిగి ఉన్న కొన్ని దేశాల మాదిరిగా కాకుండా, భారతీయ టర్మ్ ప్లాన్లు 99 సంవత్సరాల వరకు కాల వ్యవధికి కవరేజీని అందిస్తాయి. పాలసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్బ్వీర్ సింగ్ మాట్లాడుతూ, మేము ఎన్ఆర్ఐ ల నుండి, ముఖ్యంగా గల్ఫ్ దేశాలు మరియు ఎంపిక చేసిన యూరోపియన్ దేశాల నుండి టర్మ్ ఇన్సూరెన్స్ కొనుగోళ్లలో విపరీతమైన వృాఎద్ధిని చూస్తున్నాము. పోటీ ధర, కవరేజీలు మరియు వీడియో/టెలి మెడికల్ల ద్వారా క్రమబద్ధీకరించబడిన ప్రాసెసింగ్తో సహా భారతీయ బీమా సంస్థలు అందించే అసమానమైన ప్రయోజనాలు ఈ డిమాండ్కు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నాయి. ఎన్ఆర్ఐలు తమపై ఆధారపడిన వారి భవిష్యత్తును భద్రపరచడం మరియు భారతీయ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలను ఎంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించడం చాలా సంతోషాన్నిస్తుంది... అని అన్నారు . పాలసీబజార్లో టర్మ్ ఇన్సూరెన్స్ హెడ్ రిషబ్ గార్గ్ మాట్లాడుతూ భారతదేశం నుండి టర్మ్ ప్లాన్లలోని వినియోగదారు-కేంద్రీకృాఎత ఫీచర్లు ఎన్ఆర్ఐలను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి, వీటిలో అదనపు ఖర్చు లేకుండా ప్రీమియం వాపసు, ప్రాణాంతక అనారోగ్యానికి ముందస్తు చెల్లింపులు, శాశ్వత అంగవైకల్యానికి ప్రీమియం మినహాయింపులు వంటివి ఉన్నాయి.. అని అన్నారు. ఎన్ఆర్ఐలు వారి అవసరాలు మరియు ప్రాధాన్యతల ప్రకారం తగిన ప్లాన్లను బ్రౌజ్ చేయడానికి పాలసీబజార్ యొక్క శోధన మరియు పోలిక ఇంజిన్ను కూడా ఉపయోగించుకోవచ్చు.

# అంతర్జాతీయ ప్రయాణం కోసం ఉత్తమ క్రెడిట్ కార్డ్‌లు

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; తమ అంతర్జాతీయ ప్రయాణ ఖర్చులపై ఆదా చేయడానికి, సాధారణంగా వినియోగదారులు తక్కువ ఫారెక్స్ మార్క్-అప్ ఛార్జీలు కలిగిన క్రెడిట్ కార్డ్ ల కోసం చూస్తారు. అయితే, అంతర్జాతీయ యాత్రికులు క్రెడిట్ కార్డ్‌ని తమ ప్రయోజనం కోసం ఉపయోగించుకోవటానికి అనేక ఇతర మార్గాలు కూడా ఉన్నాయి. కాంప్లిమెంటరీ ఇంటర్నేషనల్ లాంజ్ యాక్సెస్, అంతర్జాతీయంగా చేసే వినియోగం పై వేగవంతమైన రివార్డ్‌లు, ఎయిర్‌పోర్ట్ లాంజ్ సేవ మొదలైన ప్రయోజనాలు కూడా వినియోగదారులు గణనీయమైన మొత్తాన్ని ఆదా చేయడంలో సహాయపడతాయి. ఇటువంటి ప్రయోజనాలు సాధారణంగా ప్రీమియం మరియు సూపర్-ప్రీమియం క్రెడిట్ కార్డ్‌లపై అందుబాటులో ఉంటాయి. కాబట్టి, అర్హత అనేది పరిగణనలోకి తీసుకోవాల్సిన మొదటి విషయాలలో ఒకటిగా ఉంటుంది . అంతర్జాతీయ ప్రయాణానికి క్రెడిట్ కార్డ్‌ని ఎంచుకునే ముందు, ఆయా సంస్థలు అందించే సేవలు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. ఉదాహరణకు, ఒక కార్డ్ కాంప్లిమెంటరీ హోటల్ మెంబర్‌షిప్‌లను అందిస్తే, ఆ ప్రయోజనం ప్రపంచవ్యాప్తంగా వర్తిస్తుందని మీరు నిర్ధారించుకోవాలి. ప్రయాణ ప్రయోజనాలతో పాటు, రివార్డ్ ప్రోగ్రామ్ మరియు ఇతర ఫీచర్‌లు కూడా మీ ఖర్చు విధానాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. తక్కువ ఫారెక్స్ మార్క్-అప్ ఫీజు, కాంప్లిమెంటరీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్, హోటల్ మెంబర్‌షిప్‌లు మరియు ఇతర ప్రయోజనాల ద్వారా అంతర్జాతీయ ప్రయాణంలో గణనీయమైన పొదుపులను పొందడంలో వినియోగదారులకు సహాయపడే క్రెడిట్ కార్డ్‌లలో ఐడిఎఫ్ సి ఫస్ట్ వెల్త్ క్రెడిట్ కార్డ్, హెచ్ డి ఎఫ్ సి గోల్డ్ రేగాలియా క్రెడిట్ కార్డ్,ఎస్ బి ఐ కార్డ్ ఎలైట్, ఏ యు బ్యాంకు జెనీత్ +క్రెడిట్ కార్డ్, వంటివి ఉన్నాయి

# ప్రవాహోత్సం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ పుస్తకావిష్కరణ :అల్లూరి గౌరీ లక్ష్మి రచించిన ప్రవాహత్సవం కవితా సంపుటిని ముఖ్య అతిథి డాక్టర్ సి భవానీ దేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు శ్రీమతి అత్తులూరి విజయలక్ష్మి అధ్యక్షత వహించగా ఈ సభలో డాక్టర్ కొండపల్లి నిహారిణి గౌరవ అతిథిగా పాల్గొని ప్రబాహోత్సవం కవితా సంపుటిని విశ్లేషించారు కవిత్వం అంటే కదిలించేది కవిత్వం అంటే కాలానికి ఎదురిదేది కవిత్వం అనినీహరిణి అన్నారు ఈ కార్యక్రమంలో భూపతి వెంకటేశ్వర్లు రమా శాండిల్య పుట్ట నాగలక్ష్మి మనీ వడ్లముని హైమా భార్గవి ప్రేమ రాజు వాణీ ప్రదీప్ తదితర కవులు కవయిత్రిలు పాల్గొన్నారు.

# 200 పైగా పాపులర్ డబ్బింగ్ షోలు

### సినిమాలతో తమిళ, భాషల కంటెంట్‌లోకి ప్రవేశం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తన భిన్నత్వము, ఒరిజినల్ , డబ్‌డ్ కంటెంట్ యొక్క గొప్ప ఎంపికలను పేరుగాంచిన అమెజాన్ యొక్క ఉచిత వీడియో ప్రసార సర్వీస్ అమెజాన్ మినీటీవీ ఇప్పుడు తన తాజా ప్రకటనతో మరింత ఎక్కువ ప్రేక్షకులకు ఆసక్తికరమైన వార్తను అందించుటకు సిద్ధం అవుతోంది. తన వ్యాప్తిని విస్తరిస్తూ ఈ ప్రసార సేవ తమిళ, తెలుగు భాషలలోకి డబ్ చేయబడిన సుమారు 200పైగా షోలు, చిత్రాల ప్రత్యేకమైన బొకేను ప్రారంభించింది. డబ్ చేయబడిన టైటిల్స్ యొక్క ఆసక్తికరమైన లైన్-అప్‌లో మార్య్యా, హంటర్-టూటేగా నహి తోడేగా, ఫిజిక్స్ వాలా, యాక్షన్-ప్యాక్డ్ దేశభక్తి సిరీస్ రక్షక్ ఫ్యాన్-ప్రియమైన హిందీ ఒరిజినల్స్ ఉన్నాయి. వీటికి తోడు ప్రేక్షకులు ట్విలైట్, నౌ యూ సీ మీ, హంగర్ గేమ్స్ సిరీస్, ది స్టెప్ అప్ ఫ్రాంచైస్, రెడ్, మరెన్నో టైమ్? బస్టర్ చిత్రాలను ఆనందించవచ్చు. సంపూర్ణ కంటెంట్ అందించే ప్రయత్నంలో, ఈ సర్వీస్ వినియోగదారులకు తమిళ, తెలుగు భాషలలోకి డబ్ చేయబడిన కొరియన్, టర్కిష్ , మాండరిన్ షోలు కూడా అందిస్తుంది.

# 23న యూకే, యూరప్ అడ్మిషన్ డే

### - యూని ఎక్స్‌పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్



బంజారాహిల్స్,మేజర్‌న్యూస్: మరియు యూరప్ దేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థిని విద్యార్థుల కోసం యూని ఎక్స్ పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23న సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో మరియు యూరప్ అడ్మిషన్ డే ను నిర్వహిస్తున్నట్లు సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... మరియు యూరప్, చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశం అని అన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రికట్మెంట్స్, అడ్మిషన్ రికట్మెంట్స్, స్కాలర్షిప్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్ ప్రవేశానికి హామీ తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించి తమ సందేహాలను నివృాఎత్తి చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9912328645 నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

## గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ సినీ నటి కంగానా రౌనత్‌కు వినతి



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ఃహిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని మండి లోక్‌సభ నియోజకవర్గంనుంచి బి.జె.పి. పార్టీ తరపున ఏన్నికల్లో పోటీ చేస్తున్న సినీనటి కంగానా రౌనత్‌ను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు పరమేశ్వరి శర్మ,అజయ్ శర్మలుకల్సి ఆమెకు గోమాత మెమోంటోను అందజేసి విన్నవించారు.

## అభివృద్ధి వేగవంతం కావాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద




కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : అభివృద్ధి మరింత వేగవంతంగా జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 129 – సూరారం కాలనీ డివిజన్ టిఎస్ఐఐసీ కాలనీలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించిన మీకందరికీ కృాఎతజ్ఞతలన్నారు. మన నియోజకవర్గ అభివృాఎద్ధి మరింత వేగవంతంగా జరగాలంటే పార్లమెంటులో కూడా మన నాయకుడే ఉండాలని అప్పుడే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృాఎద్ధి రెట్టింపు వేగంతో ముందుకు సాగుతుందని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు చెక్క సురేష్ బాబు, సాయిబాబా, రోషన్, రెహమాన్, సాంబశివరావు, జనార్ధన్ రెడ్డి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నాలను తొలగించే దైవం వినాయకుడు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గోరంత భక్తితో పూజించినా కొండంత అనుగ్రహాన్ని వర్షించే దేవుడు, విఘ్నాలను తొలగించే దైవం వినాయకుడని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఈశ్వర్ విల్లాస్ నందు ఈశ్వర్ విల్లాస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరై విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ ఏ శుభకార్యం తలపెట్టిన మొదట కొలిచేది విఘ్నాలను తొలగించే వినాయకుడి నేనని ఆయన కృాఎపతో విఘ్నాలు తొలగి కార్యసిద్ధి జరుగుతుందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు మధుసూదన్, నాయకులు చంఢా వెంకటేశ్వరరావు, రవికాంత్, ఈశ్వర్ విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పూర్ణచందర్ రావు, ప్రధాన కార్యదర్శి శివరాములు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తిరుబాలయ్య, చౌదరి, జనార్ధన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో జరిగిన వివిధ శుభకార్యాలు వివాహ వేడుకలు, గృాఎహ ప్రవేశ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాంబాగ్ డివిజన్‌లో గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాదయాత్ర

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆదివారం గోషామహల్ నియోజకవర్గంలోని జాంబాగ్ డివిజన్‌లోని న్యూ ఉస్మాన్‌గంజ్,రిసాలా అబ్దుల్లా,పూసలబస్తీ, స్వాతి మెస్,సిఖ్ గల్లీ తదితర బస్తీల్లో గడప గడపకువెళ్ళి ఓటర్లనుకల్సి వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ప్రత్యేకంగా గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధినేత కె.సి.ఆర్. నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందిందని,వచ్చే ఏన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నేతలు ధనరాజ్, శ్రీనివాస్‌గౌడ్, నరేందర్, క్రాంతి, జయశంకర్,నరేష్,విజయ్,సాయి,శేఖర్, బజన్,మహేష్, రవీందర్‌రెడ్డి, మహిళా నాయకురాళ్లు అంబిక యాదవ్,జ్యోతి యాదవ్,తులసీ తదితరులు పాల్గొన్నారు.



## కాప్రాలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం



కాప్రా, మేజర్ న్యూస్..మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు గుండారపు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ జహంగీర్ పాషా, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ లు ముఖ్య అతిథులుగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా గెలుపుకు ఏ విధంగా అయితే కష్టపడి పని చేస్తారో అదే విధంగా మరి మన రాగిడి లక్ష్మారెడ్డి కోసం కూడా పనిచేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. . బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమయం నుండి గత 20 ఏళ్లుగా ఎంతో పటిష్టమైన పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకుందని పార్టీ కోసం కష్టపడి పనిచేసి నిస్వార్థంగా సేవలందించే గొప్ప నాయకత్వం బీఆర్ఎస్ పార్టీలో ఉందని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ సెక్రటరీ మధు ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు ఉల్లెం బాలరాజు, గుమ్మడి జంపాల రెడ్డి, భూపతి అశోక్, మల్లారెడ్డి, కత్తుల రాజ్ కుమార్, మల్లేశ గౌడ్, భాగ్యమ్మ, పర్వీన్, జ్యోతి, పూస రమేష్, నవీన్ గౌడ్, కుమార్, బాల నరసింహ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి : హరివర్ధన్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు, కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృాఎషి చేయాలని సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు. ఆదివారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని వారి నివాసంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, తలారి సాయి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, మహేందర్, సురేంద్ర కుమార్ యాదవ్, వెంకటేష్, గోల్కొండ శ్రీను, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్ 2వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: స్కూల్ లాబ్స్, గౌతమ్ మోడల్ స్కూల్ తిరుమలగిరి బ్రాంచ్ లో 2వ తరగతి చదువుతున్న విద్యార్థులకు (అబాకస్) కాన్సులేషన్ టాలెంట్ టెస్ట్ పోటీ పరీక్షను రాయించిన స్కూల్ లాబ్స్, గౌతమ్ మోడల్ స్కూల్ విద్యా సంస్థ. చిన్నారులు తమ ప్రతిభను చాటుకునేందుకు ఈ పోటీలు బహిరంగ వేదికగా నిలిచాయి. మహమ్మద్ అల్వాన్, అనన్య, పూజిత, జయ్ కృతేక్ అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, ట్రోఫీ, సర్టిఫికేట్ అందించబడింది. విద్యార్థులను గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్స్ చిన్నారులు అభినందించారు.



## భరత్ నగర్‌లో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



కాప్రా, మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ భరత్ నగర్ లో డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ కాంగ్రెస్ వైపు ఆకర్షితులై పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదగిరి, సీత రామ్ రెడ్డి,పోచయ్య గౌడ్ ,డివిజన్ ప్రెజిడెంట్ వెంకట్ రెడ్డి,బాల్ రెడ్డి,పోచయ్య గౌడ్,ప్రభు గౌడ్, ముస్తక్,రాజు గౌడ్,ఆనంద్ రాజ్ గౌడ్,క్రాంతి,అభినయ్ గౌడ్, వంశీ,భాను చందర్, సదనంద్, ఎస్ కె కరీం ,వెంకట్ గౌడ్,గిరి గౌడ్,చరణ్, నర్సీ రెడ్డి, భాను, లచ్చున,శివ గౌడ్,సమ్మయ,మల్లేష్, ఖాదర్, పుష్ప లత, సంధ్య, రమ రెడ్డి,గిరిజ,శిరీష,వరలక్ష్మి,అరుణ,నిర్మల ,మల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం

## - మత విద్వేషాలను రెచ్చగొట్టే వారికి తగిన బుద్ధి చెబుదాం : టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశ సమగ్రాభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉంద టి.పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ తెలిపారు. తమ స్వార్ధం కోసం మత విద్వేషాలను రెచ్చగొట్టే వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిలు ఆదివారం వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్, హయత్‌నగర్ ప్రాంతాల్లోని పలు చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు వారిని దీవించి ఏసు ప్రభు ఆశీస్సులు వారిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల మధ్య మత సామరస్యం, స్వేచ్ఛ, సమానత్వం కొనసాగించడమే కాంగ్రెస్ విధానమని, వాటిని రక్షించుకోవాలన్న ప్రధాన ఎజెండాతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యా య యాత్రను చేపట్టారన్నారు. దేశ సమగ్రత శాంతి, అభివృద్ధి కోసం రాహుల్‌గాంధీ తన పోరాటాన్ని కానసాగిస్తున్నారని పేర్కొన్నారు. మెజార్టీ వర్గాల ప్రజలు మైనార్టీ వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లడమే భారత దేవ జీవన విధానమన్నారు. మైనార్టీలపై అక్కడక్కడ దాడుల సంఘటనలు భాదాకరమని యాష్కి పేర్కొన్నారు. తమ స్వార్ధం కోసం మత విద్వేషాలను రెచ్చగొట్టే వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని అందరు ఆశీర్వదించి గెలిపించాలన్నారు. సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఐదేళ్లు కష్టపడి పని చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని కలిసి ప్రత్యేక నిదులు తీసుకొని వస్తానని పేర్కొన్నారు. తనను గెలిపించ ఐదేళ్లు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టి పిసిసి ప్రతినిధులు జక్కిడి ప్రబాకర్‌రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, టి పిసిసి క్యాంపెయిన్ కమిటి కో కన్వీనర్ ప్రకాష్‌గౌడ్, టి పిసిసి ప్రతినిధి గజ్జి భాస్కర్ యాదవ్, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మాయాదవ్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు, కిషోర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, సురేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ షాలిని, నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు స్వర్ణమాధవి, నేలపాటి రామారావు, సుజాత, విద్యారెడ్డి, గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి, అల్లూరి పుల్లయ్య, కల్లెం నర్సింహ్మారెడ్డి, వినయ్‌పటేల్, కృష్ణయ్య, సుధీర్,న్యూటన్, అలెక్స్ పాల్గొన్నారు.

## 24న కరాటేలో గోపాల్ రెడ్డి వరల్డ్ రికార్డు ప్రదర్శన



అంబర్ పేట.మెజర్ న్యూస్ఆ కాడమీ ఆధ్వర్యం లో అకాడమీ డైరెక్టర్, కరాటే మాస్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్ రెడ్డి కరాటేలో వరల్డ్ రికార్డ్ చేయనున్నారు. ఈనెల 24వ తేదీన బుధవారం ఉదయం 7గంట లకు కాచిగూడలోని అకాడమి ప్రాంగణంలో ఈ ప్రదర్శన నిర్వహించను న్నారు. వరల్డ్ రికార్డ్ కు సంబంధిం చిన పోస్టర్ ను ఆదివారం అకాడమీ లో ప్రముఖ సామాజికవేత్త సమీర్, ధీరన్ రానాలు ముఖ్యఅతిథులు పాల్గొని ఆవిష్కరించి, అభినందన లు తెలిపారు. ఈ సందర్భంగా అకా డమీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడు తూ.. 24 కిక్ లతో 24 సెకన్లలో 24 నా పరాళ్లను బద్దలు కొట్టి రికార్డ్ సృృఎ ష్టించబోతున్నట్లు వివరించారు. ఈ రకమైన రికార్డును 24 ప్రపంచ రికా ర్డు సంస్థలతో మొదటి దిగా నమో దు చేయబడుతుందని తెలిపారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో 24మం ది వరల్డ్ రికార్డుల ప్రతినిధులు, ప లువురు ప్రముఖులు హాజరవను న్నట్లు ఆయన తెలిపారు. కార్యక్ర మంలో అకాడమీ సీనియర్ మాస్టర్లు నర్సింగ్ రావు, శ్యామ్ కుమార్ హా న్స, అమృాఎత రెడ్డి, మహేందర్, జాకీ ర్, యోగిని, షైనీ, శ్రీనయన్, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు బి శ్రీనివాస్ యాదవ్ , డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని నియమించారు .కాగా కమిటీ సభ్యులందరికీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం ) చేతుల మీదుగా నియామక పత్రాలను ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా విజయా రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృాఎషి చేయాలని అమే పిలుపునిచ్చారు.

## సమాజానికి భగవద్గీత దిక్సూచిలా పనిచేస్తుంది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దారితప్పి పోతున్న మానవ సమాజానికి భగవద్గీత దిక్సూచి అని అన్నమాచార్య భావన వాహిని వ్యవస్థాపకురాలు పద్మశ్రీ డాక్టర్ శోభరాజు అన్నారు. ఆదివారం మీహిరా సంస్థ ఆధ్వర్యంలో ఎల్ బి స్టేడియం ఫతే మైదాన్ క్లబ్ లో ప్రాజెక్టు భగవద్గీత కార్యక్రమాన్ని హైకోర్టు అడ్వకేట్ పీ జంగయ్య నాయుడు ,హరే కృాఎష్ణ మూమెంట్ సభ్యులు నమ్రుతా దాస లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... గీతను ఎర్ర వస్త్రం లో చుట్టి పూజాలు చేయడం కాదు.. దాన్ని ఆచరించి ,ఆకలింపు చేసుకుంటే జీవితం సార్ధకత అవుతుందన్నారు. న్యాయస్థానాల్లో చాలా మంది నేరస్తులు భగవత్ గీత పై ప్రమాణం చేసి.. అంతా నిజమే చెబుతామంటారు వారంతా నిజమే చెబితే న్యాయస్థానాల్లో ఇన్ని కేసులు ఉండవన్నారు. భగవత్ గీత ను ఆచరిస్తే, అదే మనలను భగవంతునికి దగ్గర చేస్తుందని వారు స్పష్టంచేశారు. సాఫ్ట్వేర్ ఉద్యోగురాలిగా పనిచేస్తూనే గీతా ప్రచారనికి శ్రీకారం చుట్టిన తనుజ ను వారు అభినందించారు. ఈ సందర్భంగా భగవత్ గీత శ్లోకాలను, వాటి తాత్ప ర్యాలతో కూడిన 1 నిమిషం నిడివి గల వీడియో లను సోషల్ మీడియా వేదిక గా వారు ఆవిష్కరించారు. యూట్యూబ్ ,ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు భగవద్గీతకు డాక్టర్ సి వి ఎస్ రామకృాఎష్ణ వాయిస్ ఓవర్ అద్భుతంగా అందించినట్లు నిర్వాహకులు తెలిపారు

## ప్రాథమిక పాఠశాల స్నాతకోత్సవం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రాథమిక పాఠశాల గ్రాడ్యుయేషన్ డే అనేది చిన్నారులు ఉన్నతంగా ఎదగడానికి పిల్లలలో ఆత్మవిశ్వాసం పెరగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని దిల్ సుఖ్ నగర్ బ్రాంచి నారాయణ పాఠశాల లో ప్రాథమిక పాఠశాల గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారుఈ స్నాతకోత్సవంలో చిన్నారులకి సర్టిఫికెట్లు కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో జి ఎం గోపాల్ రెడ్డి, ఏ జి ఎం హేమంబర్, ఆర్ ఐ రవిప్రసాద్ , ఆర్ ఏ పి మహేశ్వరి మేడమ్, కోఆర్డినేటర్ గాయత్రి మేడమ్, పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ సౌమ్య, ఏ ఓ కిరణ్ కుమారి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# 23న విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనం

- పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయండి
- బిజెపి విశ్వకర్మ కౌశిల్ రాష్ట్ర కో కన్వీనర్ కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 23 వ తేదీన నాగోల్‌లో జరిగనున్న విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని బిజెపి విశ్వకర్మ కౌశిల్ రాష్ట కో కన్వీనర్ కౌలె జగన్నాదం పిలుపునిచ్చారు. 23వ తేదీ మంగళవారం నాగోల్‌లోని శుభం గార్డెన్స్‌లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగనున్న ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్ధి ఈటెల రాజేందర్, జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిలు హాజరు కానున్నారని ఈ సమావేశానికి ఎల్బీనగర్, ఉప్పల్ నియోపకవర్గాల విశ్వ బ్రాహ్మణులందరు తరలి రావాలిని ఈ సందర్భంగా కౌలె జగన్నాదం పేర్కొన్నారు.

# ఈటలకు మద్దతుగా ఎస్‌కెడినగర్‌లో మొద్దు లచ్చిరెడ్డి ఎన్నికల ప్రచారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్ధి ఈటెల రాజేందర్ గెలుపును కాంక్షిస్తు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆదివారం ఎస్‌కెడినగర్‌లో ఇంటింటికి తిరిగి బిజెపిని గెలిపించాలని ఓటర్లను కోరారు. దేశాభివృద్ధి కోసం, దేశాన్ని అన్ని రంగాల్లో ముందుంచాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ప్రధాని నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిని చేయడం కోసం మల్కాజ్‌గిరిలో ఈటెల ను గెలిపించు కోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజపి సీనియర్ నాయకులు శ్రీధర్‌రావు, కాంతారావు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక ఉపనయనాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డులోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక ఉపనయనాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదర్‌నగర్, నిజాంపేట, బాచుపల్లి, చందానగర్ పరిసర ప్రాంతాలకు చెందిన 15 మంది వటువులకు శాస్త్రక్తంగా వేద మంత్రాల నడుమ తంగిరాల దుర్గ చరణ్ నేతృాఎత్వంలో వేద పండితులు ఈ క్రతువును నిర్వహించారు. అనంతరం ఘంటసాల సంగీతాలయం ఆధ్వర్యంలో సంగీత విభావరి, నందికేశ నోము , సువాసీని నోములను భక్తి శ్రద్ధలతో జరిపారు. వటువులతో వేదపండితులు తొలి సంధ్యావందనాన్ని చేయించారు. అనంతరం వారిని వేద పండితులు, తల్లిదండ్రులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కామాక్షి బ్రాహ్మణ సంఘం నేతలు సుధాకర్ , శంకర్, నర్సింహారావు. కరుణాకర్ , లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రామారావు, పార్ధసారధి, భువనేశ్వరి, రమణ, కల్యాణీ , బాలపరమేశ్వరి, జయశ్రీ, కుమారి , సోమయాజులు, పీఆర్‌కే మూర్తి, రాంబాబు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.అనంతరం అన్న సంతర్పణ నిర్వహించారు.

# బడంగ్‌పేట్ ప్రజలు కొండకు అండగా ఉండాలి

-144 కోట్ల భారతీయుల ఆశయాలు.. ఆకాంక్షలను నెరవేర్చాలి - భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలువైపులా విస్తరిస్తూ... - ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): ప్రధాని నరేంద్ర మోడీ దేశ భద్రతా ప్రగతి తో ముందుకు వెళుతున్నారని, నూట నలభై నాలుగు కోట్ల భారతీయుల ఆశయాలు ఆకాంక్షలు నెరవేర్చేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని అందుకు బడంగ్పేట్ ప్రజలందరూ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి అండగా ఉండాలని కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లో నాలుగు డివిజన్లకు చెందిన పోలింగ్ బూత్ స్థాయిలను కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి జోరాల ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ కో ఆర్డినేటర్లు బూత్ లేవల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు. సమావేశం ఉద్దేశించి వెంకటరెడ్డి మాట్లాడుతూ... 144 కోట్ల భారతీయుల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. గడిచిన 10 సంవత్సరాల పాలనలో భారతదేశ ఖ్యాతిని ప్రపంచం నలువైపులా విస్తరిస్తూ, దేశంలో ఉన్న అనేక పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని కొనియాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ దేశంలో ఉన్న పేద ప్రజలందరికీ గరీబ్ కళ్యాణ యోజన పథకం కింద ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంద్వారా రైతులకు గృహ నిర్మాణాలకు నిధులు ఇచ్చి, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఇంటింటికి ఉచితంగా మరుగుదొడ్డిలను నిర్మించారని తెలిపారు. ఆత్మా నిర్భర భారత్ లో భాగంగా వీధి వ్యాపారాలకు పదివేల రూపాయలు ఉచితంగా అందజేసిన బీజేపి ప్రభుత్వం అన్నారు. రానున్న పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూతు స్థాయి శక్తి కేంద్ర క్షేత్రంలో ఉన్న అధ్యక్షులు ప్రతి కాలనీలో ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ పథకాలు వివరించాలని వెంక రెడ్డి తో పాటు శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, గడ్డం వెంకటేష్, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి,నవారు శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేష్, కళ్యాణ్ లక్ష్మారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, పన్నాల భార్గవ్ రెడ్డి కాలనీవాసులు బూతు స్థాయి సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాకు అండగా మహేశ్వరం

## బీజేపీ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 21): మహేశ్వరం నియోజక వర్గం ప్రజలు మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి అండా నిలవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.ఆదివారం మహేశ్వరం మండల కేంద్రంలో ప్రధాని మోదీజీతోనే దేశ భద్రత ' ప్రగతి మహేశ్వరం పట్టణంలో 471వ బూత్‌లోఅధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం, స్థానిక ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ ఇంటి ఇంటి ప్రచారం అనంతరం అందెల మాట్లాడుతూ.....వచ్చే ఎంపీ ఎన్నికలు దేశం కోసం జరుగుతున్నాయని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.తొలుత ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం కోసం శ్రీ రాజరాజేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బుడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తే దేశం మరో దశాబ్దం దేశాభివృద్ధి వెనక్కి పోతుందన్నారు.అఖండ భారత్ సమగ్ర అభివృద్ధి ' భద్రతకు ప్రధాని నరేంద్రమోడీజీని మరోసారి ఆశీర్వాదించాలని ఓటర్లను కోరారు.దేశ భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు శ్రీరాములు అందెల.ఈ కార్యక్రమంలో కాకి పరమేష్ ముదిరాజ్, చింటు పోతురాజు, పంతులాల్ సంతు నాయక్, బూత్ అధ్యక్షులు అనప నరేష్, మోతే యాదయ్య మరియు చందు, నగేష్, కానాపురం రవి, కాకి గిరి, చిప్పిచెట్టి రాఘవేందర్, మోతా మల్లేష్, అత్తిలి నరసింహా, సత్యప్రసాద్, నమో శ్రీశైలం యాదవ్, సందుల గణేష్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలతోనె జైపాల్ యాదవ్ ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయారు

## వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21 )కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అబద్దాలతో నె ప్రజల్లో విశ్వసనీయత ను కోల్పోయారు.తన రాజకీయ జీవితంలో ఏనాడు వాస్తవాలు మాట్లాడరని అది ఆయన నైజమని ఈ విషయం కల్వకుర్తి ప్రజలందరికి తెలుసునని ఆమనగల్లు ఎంపీపీ అనితవిజయ్, వైస్ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ లు అన్నారు. అబద్ధపు మాటలతో ప్రజావిశ్వాసాన్ని కోల్పోయి ప్రజలు తిరస్కరించినా ఆయనలో మార్పు రాలేదని వారు పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అనితవిజయ్, అనంత రెడ్డి, జగన్ లు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇటీవల బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, ఆకుతోటపల్లి ఎంపీటీసీ నిట్టమంగమ్మ నారాయణ లు తిరిగి బీఆర్ఎస్ కు వస్తామని తనకు ఫోన్ చేస్తున్నారు..! పార్టీలోకి తీసుకుందామా వద్దా అంటూ ఆమనగల్లు లో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో జైపాల్ యాదవ్ ఆపార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన తీరు ను వారు దుయ్యబట్టారు. బీఆర్ఎస్ కు భవిష్యత్తు లేదని గ్రహించి, పార్టీ విధానాలు నచ్చకే తనతో పాటు ఆకుతోటపల్లి ఎంపీటీసీ మంగమ్మనారాయణ లతో పాటు అనేక మంది పార్టీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరడం జరిగిందని అనంత రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ పార్టీలోకి పోదామని జైపాల్ యాదవ్ తమను రమ్మని కోరగా తాము తిరస్కరించినట్లు తెలిపారు. బీజేపీతో చర్చలు ఫలించక ఆ పార్టీలో ఉండిపోయిన జైపాల్ యాదవ్ మనోవేదనకులోనై తమపై తప్పుడు ఆరోపణ చేయడం సరికాదన్నారు సమావేశంలో. యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్సుల మానయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాలె మల్లయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, , నాయకులు విజయ్ రాథోడ్, కొండల్, శేఖర్, సాయిలు యాదవ్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## -చేవెళ్లలో రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



చేవెళ్ళ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) :కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం ఛైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా చేవెళ్లలోని భగత్‌సింగ్ కాలనీ, సీపీఐ కాలనీ, రంగారెడ్డి నగర్ కాలనీ, న్యూ జర్నలిస్టు కాలనీలో ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రంజిత్‌రెడ్డి చేవెళ్ల ఎంపీగా గెలిస్తే మన ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. రంజిత్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్అధ్యక్షులు యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచులు పాండుగౌడ్, అనంత్‌రాములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, నాయకులు పెంటయ్యగౌడ్, రాంరెడ్డి, మల్లారెడ్డి, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

# హస్తం గూటికి తుర్కయంజాలు మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 21):కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాకరమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ, ఇంజాపూర్ 14 వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ఛైర్మన్ పల్సం బచ్చయ్య గౌడ్ తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య,కుంట గోపాల్ రెడ్డి,నోముల కృష్ణ గౌడ్ సమక్షంలో చేరగా మల్ రెడ్డి రంగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడై బిఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో, భువనగిరి ఎంపీ స్థానం నుండి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా శ్రమించాలన్నారు.ఎంపి ఎన్నికల్లో అధిక సీట్లు సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇవ్వాలని కార్యకర్తలకు నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పిట్ట సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ దేవిరెడ్డి కమల్ రెడ్డి , సీనియర్ నాయకుడు సుంకోజు కృష్ణ చారి, ప్రేమ్ కుమార్, రాగ్యా నాయక్, దాసరి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21 )ఆమనగల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాయితి చెన్నారెడ్డి హైమావతి కూతురు శ్రావ్య అవినాష్ వివాహం ఆదివారం ఓ.ఆర్.ఆర్ ఎక్జిట్-12 బొంగుళూరు క్రాస్ రోడ్ ప్రమిద కన్వెన్షన్ హాల్ లో జరిగింది. వివాహ వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని నూతన వధు-వరులను ఆశీర్వదించారు. ఆయన వెంటఆమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి, కడ్తాల్ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో సరోజ్ ఫ్యాబ్రిక్స్ ప్రారంభం







హైదరాబాద్ మేజర్ న్యూస్ : ముంబైలో పేరుగాంచిన సరోజ్ ఫ్యాబ్రిక్స్ ఇప్పుడు హైదరాబాద్ వాసుల కోసం నగరంలో అడుగు పెట్టింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11 ఈ స్టోర్ ను శనివారం సినీనటి సోనియా సింగ్ ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలో తన ఉనికిని విస్తరించిన ఈ ముంబై ఫేమస్ ఫాబ్రిక్ బ్రాండ్ సౌత్ ఇండియా మొత్తం తన డిజైనర్ మార్కెట్‌ను విస్తరించనుంది.

ముంబై, పూణే మరియు జైపూర్‌లోని వారి దుకాణాల నుండి భారతదేశం అంతటా మరియు విదేశాలలో. సరోజ్ ఫ్యాబ్రిక్స్ దేశవ్యాప్తంగా వివిధ పెద్ద ఫ్యాషన్ హౌస్‌లు, సెలబ్రిటీల ఫ్యాషన్ డిజైనర్లు, రన్‌వే షోలు మరియు ప్రతిష్టాత్మకమైన ఫ్యాషన్ వీక్‌లకు ఒక సొల్యూషన్ ఉంది. ఈ సందర్భంగా సినీనటి సోనియా సింగ్ మాట్లాడుతూ సరోజ్ ఫ్యాబ్రిక్స్ ప్రారంభోత్సవంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది అని. ఇది కేవలం ఫాబ్రిక్ కాదని, ఇది మీ వాలెట్లలో సులభంగా ఉండే విలాసవంతమైన డిజైనర్ ఫ్యాబ్రిక్ అని. మీ అన్ని డిజైనర్ అవసరాలకు ఇది వన్-స్టాప్ సొల్యూషన్. స్టైలింగ్ నుండి డిజైనర్ ఫ్యాబ్రిక్స్, అన్‌స్టిచ్డ్ సూట్‌లు, దుపట్టాల వరకు అన్నీ ఇక్కడ కవర్ చేయబడ్డాయని అన్నారు. అలాగే సరోజ్ ఫ్యాబ్రిక్స్ డైరెక్టర్ అశోక్ మోడీ మాట్లాడుతూ. మేము 1976లో, సరోజ్ ఫ్యాబ్రిక్స్‌లో ఫ్యాషన్ అభిమానుల కోసం రిటైల్ ప్రపంచంలోకి ప్రవేశించి నేడు హైదరాబాద్‌కు అత్యుత్తమ ఫ్యాబ్రిక్స్ అనుభవాన్ని అందించడం పట్ల తాము సంతోషిస్తున్నామని. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ అతిపెద్ద ఫ్యాబ్రిక్స్ షోరూమ్ డిజైనర్లకు ఒక వరం అవుతుందని పెళ్లి మరియు రోజువారీ ఫ్యాషన్ ఫ్యాబ్రిక్‌ల కోసం ఈ స్టోర్ ను ప్రత్యేక రూపొందించామని దాదావు 50 సంవత్సరాల నైపుణ్యంతో, సరోజ్ ఫ్యాబ్రిక్స్ ప్రజలకు అవసరమైన అన్ని శుభకార్యాలతో పాటు, ఫ్యాషన్ డిజైనర్లు, సినిమాలు, సీరియల్స్, ఎగుమతిదారులు, బోటిక్ యజమానులు, ఫ్యాషన్ పరిశ్రమకు అత్యుత్తమ నాణ్యత గల బట్టలను సరఫరా చేయడం ద్వారా నమ్మకాన్ని సంపాదించుకుందని స్పష్టం చేశారు.

## పార్లమెంట్ బరిలో రాష్ట్రీయ మనవ్ పార్టీ - 8 మంది అభ్యర్థులకు బీఫామ్స్ అందజేత



సోమాజిగూడ/మేజర్ న్యూస్:పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి పోటీ చేస్తున్న 8మంది అభ్యర్థులకు ఆదివారం సోమాజిగూడలోని రాష్ట్రీయ మానవ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పౌల్ సత్యనదన్ డేవిడ్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు యోగేష్ శెట్టి ,జాతీయ కార్యదర్శి మొహ్మద్ నిజాముద్దీన్ చేతులమీదుగా బి ఫామ్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పౌల్ డేవిడ్ తో కలిసి ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు యోగేష్ శెట్టి మాట్లాడుతూ దేశంలో ఉన్న చాలా రాజకీయ పార్టీలు డబ్బు ఉన్నవారికి ప్రాధాన్యత కల్పిస్తూ టికెట్లు అమ్ముకోవడం జరుగుతుంది కానీ ఒక్క రాష్ట్రీయ మానవ్ పార్టీ మాత్రమే పేదవారి అభివృాఎద్ధి కోసం అహర్నిశలు కృాఎషి చేస్తోందని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే పేదవారికే టిక్కెట్ ఇచ్చి వారి అభివృాఎధి కోసం తోడ్పడుతుంది అని పోటీ చేస్తున్న వారి వివరాలు ప్రకటించారు. అదిలాబాద్ నుండి వెంకట్ రావు, పెద్ద పల్లి-చందు, వరంగల్-నరసయ్య,కరీంనగర్- బాయర్ శ్రీనివాస్, నిజామాబాద్- బోయిగిర్ పోషం, ఖమ్మం-గుంపల రాజేందర్,బొనగిరి-జునగద్ రాజు కుమార్,మల్కాజిగిరి-గీత సింధు, మొత్తం 8 మందికి బి ఫాంలు అందజేశారు. తెలంగాణలో రాష్ట్రీయ మానవ్ పార్టీ నుండి పోటీచేస్తున్న వారికి ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## బొటానికల్ గార్డెన్స్‌లో కె.వి.ఆర్ సందడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినూత్న రీతిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఆదివారం అయినా శేరిలింగంపల్లిలోని బొటానికల్ గార్డెన్స్లో సందడి చేశారు. ఉదయం వాకర్స్ తో కలిసి వాకింగ్ చేశారు. స్థానిక యువకులతో కలిసి విన్యాసాలు చేశారు. కరాటే నేర్చుకుంటున్న చిన్నారులతో కలిసి ఆటలాడారు. ఈ సందర్భంగా బొటానికల్ గార్డెన్స్ లోని వర్కర్స్ తో ముచ్చటించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి దేశ హితం కోసం నరేంద్ర మోడీ చేపట్టిన సాహసోపేతమైన నిర్ణయాలను వివరించారు. ధర్మ పరిరక్షణ కోసం నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని చేయాలని కోరారు. మే 13న స్వచ్ఛందంగా తరలివచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడంపై ఆయన వారికి అవగాహన కల్పించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంట శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### ఎన్జీఓస్ కాలనీ శాఖా గ్రంథాలయానికి పుస్తకాల అందజేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందజేశారు. వెటర్నరీ యూనివర్శిటీ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి. దేవేంద్రరావు ఆయన తల్లిదండ్రులు పి. శ్రీరాములు తులసిరత్నం ల జ్ఞాపకార్ధం శనివారం పుస్తకాలను గ్రంథాలయానికి పంపిణీ చేశారని గ్రంథ పాలకురాలు ఎన్. పద్మ తెలిపారు. ఈ పుస్తకాలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్దులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ అధికారి పి.వి.వి సత్యనారాయణ, పంపన వెంకటేశ్వర్‌రావు, చింతపల్లి ప్రసాద్, పుండరీకాక్షుడు, తెలంగాణ గ్రూప్ – 1 అధికారుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నూతనకంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరం కలిస్తే ... బిజెపి ఓటమి ఖాయం

- రాష్ట్రంలో మతోన్మాద,ఫాసిస్టు, - నియంత్రుత్వ బిజెపిని ఓడిద్దాం...

-సిపిఐ, ఆప్ పార్టీ సారథుల భేటీలో తీర్మానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఆమ్ ఆద్మీ పార్టి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతృాఎత్వం లో, ఆ పార్టి మహిళా వింగ్ ప్రధాన కార్యదర్శి యమునా గౌడ్,యువజన విభాగం అద్యక్షులు విజయ్ మల్లంగి, సోషల్ మీడియా భాద్యులు మహమ్మద్ సోహల్ లు ఆదివారం భారత కమ్యునిస్టు పార్టి తెలంగాణా కార్యదర్శి , ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ను హిమాయత్ నగర్ లోని రాష్ట్ర కార్యాలయం, మక్దూం భవన్ లో భేటి అయ్యారు. ప్రస్తుతం దేశం లో వున్న రాజకీయాలపై చర్చించారు. ఇరు పార్టి ల నాయకత్వం రాష్ట్రం లో బిజెపి ని ఓడించాలని, అందుకై ఇండియా అలయన్స్ లోని అన్ని పార్టీల ను ఒకే వేదికపైకి రావాలని ఆకాంక్షించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద పార్టి లను మట్టి కరిపించాలని అందుకై, విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక రైతాంగ,సంఘాలతో సమావేశాలను సదస్సు లను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలనీ పిలువు ఇచ్చారు. ప్రపంచం లోనే అతిపెద్ద కుంభకోణం ఎలక్టోరల్ బాండ్లు అని, సుప్రీంకోర్టు కల్పించుకొని ఎలక్టోరల్ బాండ్లు పెద్ద అవినీతి అని బయట పెట్టిన విషయాన్ని ప్రజలకు తెలియ చెప్పాలని ప్రకటించారు. పోరాటున మరొక సారి బిజెపి గెలిస్తే ఈ దేశం లో ప్రజాస్వామ్యం పాతి పెట్టబడుతుందని, రాబోయే ఎన్నికలలో బిజెపి, ఏం ఐ ఎం లను ఓడించాలని పిలువు నిచ్చారు.

## రంజిత్ రెడ్డికి గజమాలతో సత్కరించి స్వాగతం పలికిన అనిల్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్,ఆల్విన్ కాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లతో కలిసి తీసిన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆల్విన్ కాలని డివిజన్ ఫేస్ 2 ,లాస్ట్ బస్టాప్ వద్ద, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి స్వాగతం పలుకుతూ పటాసులు పేల్చి భారీ గజమాలతో సత్కరించి స్వాగత పలికారు. అనంతరం భారీ బైక్ ర్యాలీలో పాల్గొని ఎన్నికల ప్రచారం లో ఎమ్ పి రంజిత్ రెడ్డి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి అభిమానులు ,శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బటర్ మిల్క్, దుస్తులు పంపిణీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: మండుతున్నవేసవిలో అనేక ఇబ్బందులను ఎదు ర్కొంటూ విధులు నిర్వ హిస్తున్న ఆర్ టి సి డ్రైవర్లు, కండక్టర్లు, పాద చారులు, వాహన దారు లకు, బట్టర్ మిల్క్, బిస్కెట్స్ అందించి, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరా శ్రయులకు దుస్తులు, బట్టర్ మిల్క్ , బిస్కెట్ ప్యాకెట్స్ అందించాము. ఈ కార్యక్రమములో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## థాంక్యూ సార్....

**పెట్రోలింగ్ వాహనంలో విద్యార్థినిని తీసుకెళ్లి పరీక్ష రాసిన నారాయణగూడ ఇన్స్పెక్టర్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నల్గొండ జిల్లా నార్కెట్పల్లికి చెందిన వైష్ణవి కి అంబర్పేటలోని పటేల్ నగర్ వద్ద ఉన్న గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ లో టీఎస్ఆర్జెసీ పరీక్ష సెంటర్ పడింది. దీంతో వాళ్ళ అమ్మమ్మతో కలిసి ఆటోలో సెంటర్కు బయలు దేరగా, ఆటోడ్రైవర్ తప్పిదంతో నారాయణగూడ లోని విటల్వాడీలో ఉన్న గురు నానక్ హై స్కూలుకు ఉదయం 9 : 45 గంటల కు తీసుకొచ్చాడు. హాల్ టికెట్ మీద ఉన్న సెంటర్ కాకపోవడంతో, వైష్ణవి ఆందోళనతో దిక్కుతోచని స్థితిలో పడిపోయి ఏడుస్తుంది. ఇదే సమయంలో ఆ సెంటర్ వద్ద కు పెట్రోలింగ్ నిమిత్తం నారాయణగూడ ఇన్స్పెక్టర్ యు.చంద్రశేఖర్ చేరుకున్నాడు. ఆందోళన చెందుతున్న విద్యార్థిని గమనించి ఆరా తీయగా.. విషయం తెలిసింది. పరీక్షకు కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే ఉండటంతో, మరో ఆలోచన చేయకుండా ఇన్స్పెక్టర్ పాపను పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో తీసుకొని అంబర్పేటలోని ఎగ్జామ్స్ సెంటర్ కు రెండు నిమిషాల ముందే చేర్చాడు. విద్యార్థిని ఆనందంగా పరీక్ష రాసి, తన అమ్మమ్మతో కలిసి ఇన్స్పెక్టర్కు ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలిపి, సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పరీక్ష ఏదైనా సెంటర్ కు పది నిమి షాలు ముందే చేరుకునేలా ప్లాన్ చేసుకుంటే... ఇబ్బందులు ఉండవని విజ్ఞప్తి చేశారు.

# డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేపిహెచ్బీ లో నూతనంగా ఏర్పాటు చేసిన గెలాక్సీ డెంటల్ కేర్ హాస్పిటల్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ తో కలిసి పాల్గొని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో, అన్ని రకాల మౌలిక వసతులతో ఆసుపత్రి నిర్మించడం గొప్ప విషయం అని అన్నారు. ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని , వైద్యం కోసం వచ్చే పేద ,మధ్యతరగతి ప్రజలకు కూడా సరసమైన ధరలకు, నాణ్యమైన ,మెరుగైన వైద్య సదుపాయాలు అందించినప్పుడు సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది అని తెలియచేసారు. భవిష్యత్తులో మరిన్ని ఆసుపత్రి శాఖలు విస్తరించేలా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ నూతన కమిటీ నియామకం




కొంపల్లి మేజర్ న్యూస్ : 129 – సూరారం కాలనీ డివిజన్ టీఎస్ఐఐసి కాలనీ సీనియర్ సిటిజన్స్ భవనం నందు జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సభ్యులను కుటుంబ సభ్యులు భారంగా కాకుండా వారితో సఖ్యతగా ప్రేమగా ఉన్నట్లయితే రేపు మన పిల్లలు కూడా మనతో ప్రేమగా ఉంటారన్నారు. మీ అనుభవాలు భావితరాలకు బంగారు బాటలు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని శాలువాతో ఘనంగా సత్కరించారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కమిటీ అధ్యక్షులుగా భాస్కర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా సాయిబాబా, కోశాధికారిగా సాగర్, ఉపాధ్యక్షులుగా సూర్యనారాయణ, కె.వి సుబ్బయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మామిల్లయ్య, జాయింట్ సెక్రెటరీగా ఎస్.బసవ పున్నయ్య, సుజాత, కమిటీ సభ్యులుగా వీరాచారి, షేక్ అబ్దుల్ జబ్బర్, వెంకటేశ్వరరావు, గౌరవ గా గిరిధర్, అమ్మాజీ, సుజాత, సలహాదారులుగా సురేష్ బాబు, కోటి నాగేశ్వరరావు, నరసింహాచార్యులు, వెంకటరమణారెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, నాయకులు చెక్క సురేష్ బాబు, సాయిబాబా, రోషన్, రెహమాన్, సాంబశివరావు, జనార్దన్ రెడ్డి, సాజిద్ పాల్గొన్నారు.

# స్టార్ట్ చెయ్ గెలుపు మనదే!

- చేవెళ్లలో రంజిత్ రెడ్డికి అభయ హస్తం - శిరీష సత్తూర్ స్పెషల్ అట్రాక్షన్
- మహిళలను ఆదుకుంటున్న ప్రభుత్వానికి రుణం తీర్చుకుంటారు
- ఎంపీ ఎన్నికల్లో చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల్లో సైతం గెలువు మనదే అన్న దిశగా ముందుకు వెళుతుంది స్టార్ట్ చెయ్ సోదరా... అంటూ మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిరీష చిత్తూర్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో స్పెషల్ అట్రాక్షన్ గా కనిపించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, రఘునాథ్ యాదవ్, జివిఆర్, కూన సత్యం గౌడ్, ఎక్స్ కార్పొరేటర్ భాను ప్రసాద్, 124 డివిజన్ ఆల్విన్ కాలనీ మహిళా నాయకురాలు, అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి శిరీష సత్తూరు గారు బైక్ లతో ర్యాలీగా యాస్ బెస్ట్ కాలనీ, వివేకానంద నగర్ నుంచి చందానగర్ డివిజన్ వరకు చాలా ఘనంగా బైక్ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కె.వి.ఆర్ రోడ్ షోకు భారీ స్పందన



హైదరాబాద్, మేజర్న్యూస్ః భారతీయ జనతా పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయన చేపట్టే యాత్రలు రోడ్ షోలకు ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. ఆదివారం సాయంత్రం శేరిలింగంపల్లిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ రోడ్ షో నిర్వహించారు. శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో గంగారం, సత్యనారాయణ ఎన్ క్లేవ్ లైవ్, దీప్తి శ్రీనగర్, ఎమ్ఏ నగర్, ప్రశాంత్ నగర్, జెపి నగర్, మియాపూర్, బొల్లారం చౌరస్తా, మైత్రి నగర్ కమాన్, మదినగూడ విలేజ్ ప్రాంతాల్లో సాగింది. కొండా విశ్వేశ్వర్ రెడ్డి రోడ్ షోకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేర్లు రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ఇదే గ్యారెంటీలు పేరు చెప్పి దేశ ప్రజలను కూడా మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపు గ్యారంటీలను దేశ ప్రజలు నమ్మరని దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేంద్ర మోడీని భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అని అయిపోయిందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ మాటలను తెలంగాణ ప్రజలు విశ్వసించడం మానేశారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మహా బైక్ ర్యాలీ



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ళ పార్లమెంట్ పరిధిలో నీ శేరిలింగంపల్లి సెగ్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్ ఆద్వర్యంలో శేరిలింగంపల్లి నియోజక వర్గంలో భారీ గా బైక్ ర్యాలీ నీ అస్బెస్టాస్ కాలనీ నుండీ చందా నగర్ శ్రీదేవి వరకు ఆదివారం రోజున ఉదయం భారీగా నిర్వహించారు. వందలాది యువత పాల్గోని ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అనుకూల నినాదాలు చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేయండి అంటూ నినాదాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అభిమానుల కోలాహలం మిన్నంటాయి. మియాపూర్ డివిజన్ ఎం.ఏ నగర్ మెయిన్ రోడ్ కు కాన్వాయి రాగానే మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్ షరీఫ్, జాయింట్ సెక్రటరీ. కె రాంబాబు , సురేష్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# ధూల్‌పేట్‌లో బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె.మాధవి లతకు అపూర్వ ఆదరణ

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃబి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లతకు ధూల్‌పేట్ పరిసర బస్తీల్లో స్థానికులనుంచి ఆమెకు విశేష ఆదరణ లభించింది. పురానాపూల్ గాంధీ విగ్రహం చౌరస్తా,జీన్సి చౌరాహీ,లోయర్ ధూల్‌పేట్,గోడేకిఖబర్,జ్ఞాన్‌బాగ్ కాలనీ తదితర బస్తీల్లో ఆమె పాదయాత్ర చేసి,ఓటర్లనుకల్సి కమలం పువ్వు గుర్తుకే ఓటువేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాలకోసం రాష్ట్ర ప్రభుత్వాలతో మజ్లీస్ పార్టీ దోస్తిచేసి,తమ సొంత ప్రయోజనాలను పొందారుతప్పా,పాత నగరం అభివృద్ధికి,ఇక్కడి ప్రజల ఆర్థిక స్థితిని చక్కబరచడంలో,అభివృద్ధి పనులు చేపట్టడంలో ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదని ఆమె విమర్శించారు. దేశాన్ని ఎంతో ముందుకు తీసుకువెళ్ళుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు, అభివృద్ధి పనులు హైదరాబాద్ పాత నగరంలో జరగాలంటే బి.జె.పి. పార్టీకే ఓటువేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లాల్ సింగ్,దర్శన్,శశికళ,నేతలు కృష్ణ,నర్సింహులు,పవన్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్‌ఆర్

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072